ఎత్తిపోతలు..ఉండవిక వెతలు

- చెరువులకు చేరుతున్న నీరు
- సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు


పీబీసీ కాలువలో పారుతున్న నీరు

వేముల : పులివెందుల బ్రాంచ్ కెనాల్(పీబీసీ)కు అనుసంధానంగా ఉన్న చెరువులను ఎత్తిపోతల ద్వారా నీటితో నింపుతున్నారు. వేసవి కాలంలో రైతులకు సాగునీటితో ఇబ్బందులు లేకుండా అధికారులు పీబీసీకి నీటిని విడుదల చేశారు. చిత్రావతి నుంచి 68 కిలోమీటర్ల మేర పీబీసీ ఉంది.దీని కింద ఉన్న చెరువులను నీటితో నింపేందుకు మూడు షిప్టులలో సిబ్బంది పనిచేస్తున్నారు. గతనెల 1వ తేదీ నుంచి పీబీసీకి నీటిని విడుదల చేసినట్లు పీబీసీ ఈఈ రాజశేఖర్ తెలిపారు. పీబీసీ కాలువలో మట్టి, జమ్ము పెరిగిపోవడంతో కాలువ కింద వరకు నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పాడా నిధులు, నీటి పారుదల శాఖ నిధులతో కాలువలో పూడిక తీత పనులు చేపట్టి పూర్తి చేశారు. పీబీసీ కాలువ ద్వారా కింది వరకు నీరు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో నీటి ప్రవాహ వేగం పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

గత 40రోజులుగా చెరువులకు నీటిని ఎత్తిపోస్తున్నారు. వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లె, బక్కన్నగారిపల్లె, తాళ్లపల్లె, ముసల్‌రెడ్డిగారిపల్లె చెరువులను నీటితో నింపుతున్నారు. ఇప్పటికే గిడ్డంగివారిపల్లె, తాళ్లపల్లె, చింతలమడుగుపల్లె, బక్కన్నగారిపల్లె చెరువులను పూర్తిగా నీటితో నింపారు. వి.కొత్తపల్లె, ముసల్‌రెడ్డిగారిపల్లె చెరువులకు మరో 20రోజులపాటు నీటిని ఎత్తిపోసి నింపేందుకు మూడు షిప్టులలో సిబ్బంది పనిచేస్తున్నారని ఈఈ రాజశేఖర్ తెలిపారు.

పెరగనున్న భూగర్భజలాలు

ఎత్తిపోతల ద్వారా చెరువులను నీటితో నింపడంతో వ్యవసాయ బోర్లలో భూగర్భజలాలు పెరగనున్నాయి. గ్రామాల్లో దీర్ఘకాలిక పంటలైన చీనీ, నిమ్మ తోటలు సాగులో ఉండగా.. స్వల్పకాలిక పంటలైన అరటి, వేరుశనగ, మిరప, పత్తి, టమాటా తదితర పంటలను రైతులు సాగు చేసుకున్నారు. వేసవిలో సాగునీటికి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తగా చెరువులను నీటితో నింపుతున్నారు.


ఎత్తిపోతలతో గిడ్డంగివారిపల్లె చెరువుకు చేరుతున్న నీరు

మరో రెండు నెలలు నీరు విడుదల

పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు మరో రెండు నెలలు నీటిని విడుదల చేయనున్నారు. ఇప్పటికే వేంపల్లె మండలంలో చెరువులను నీటితో నింపగా.. వేముల మండలంలోని వి.కొత్తపల్లె, ముసల్‌రెడ్డిపల్లె చెరువులను నీటితో నింపనున్నారు.

అన్ని చెరువులను నీటితో నింపుతాం

పులివెందుల బ్రాంచ్ కెనాల్ అనుసంధానంగా ఉన్న వేముల, వేంపల్లె మండలాల్లోని అన్ని చెరువులను నీటితో నింపుతాం. ఇప్పటికే మూడింటిని ఎత్తిపోతల ద్వారా నీటితో నింపాం. మరో రెండు చెరువులను పూర్తిస్థాయిలో నింపాలంటే రెండు నెలలు పడుతుంది. అప్పటివరకు పీబీసీ ద్వారా నీటిని విడుదల చేస్తాం.

– రాజశేఖర్ (పీబీసీ ఈఈ), ఇరిగేషన్ శాఖ, పులివెందుల

గ్రోత్ మానిటరింగ్ కిట్ల అందజేత


గ్రోత్ మానిటరింగ్ కిట్లను పంపిణీ చేస్తున్న ఐసీడీఎస్ పీడీ, ఐవోసీ డిప్యూటీ జీఎం

వల్లూరు : మహిళా శిశు సంక్షేమ శాఖ పని తీరు మెరుగుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని , ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి దృష్టి సారించి చిన్నారులు, బాలింతలకు మెరుగైన సేవలను అందిస్తోందని ఐసీడీఎస్ పీడీ ఎమ్ ఎస్ రాణి అన్నారు. వల్లూరు మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐవోసీ) వారి సహకారంతో అంగన్ వాడీ కేంద్రాలకు గ్రోత్ మానిటరింగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కృషికి తోడ్పాటుగా ఐవోసీ వారు సీఎస్ఆర్ ఇండియన్ ఆయిల్ ఆరోగ్యం నిధులతో జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న జిల్లాలోని 5 మండలాల పరిధిలోని 297 అంగన్ వాడీ కేంద్రాలకు బరువు, ఎత్తులను కొలవడానికి ప్రత్యేకంగా రూపొందించిన గ్రోత్ మానిటరింగ్ కిట్లను పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐవోసీ డిప్యూటీ జీఎమ్ ధర్మారావు మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ సీఎస్ఆర్ ఆరోగ్య నిధుల ద్వారా అంగన్ వాడీల్లోని పిల్లలు, బాలింతలకు ఉపయోగకరంగా ఉండే గ్రోత్ మానిటరింగ్ కిట్లను అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండల పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలకు గ్రోత్ మానిటరింగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రా హోలిస్టిక్ హెల్త్ సొసైటీ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి, తహశీల్దార్ అమరేశ్వరి, ఎంపీడీవో రఘునాథ్, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, సీహెచ్‌వో వేణు గోపాల్, సూపర్ వైజర్లు శ్రీదేవి, మేరీ విజయ కుమారి, అంగన్ వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, తదితరులు

వేంపల్లె : మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో కోదండ రామాలయ నిర్మాణానికి వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి భూమిపూజ చేశారు. సర్పంచ్ మునేష్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ టీటీడీ తరపున ఆలయ నిర్మాణానికి రూ.10లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. కాంపౌండ్ వాల్, గాలిగోపురాల నిర్మాణం విషయాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పాడా నిధుల కింద ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామాంజనేయరెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'


పులివెందుల టౌన్ : జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను ప్రదర్శిస్తున్న కౌన్సిలర్ శ్యామల


వల్లూరుమండలం పైడికాలువలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కొండప్ప కాలనీలో బుధవారం జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ – జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండ్రావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ఆయన కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. పథకాలు సకాలంలో అందుతున్నాయని ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శైలజ, వైఎస్సార్‌సీపీ నాయకులు రసూల్, సోపాల వీరా, సంపత్, దశరథ్, రమేష్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు : మండలంలోని పలు గ్రామాల్లో బుదవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మండలంలోని పైడికాలువ గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో, మండల కేంద్రమైన వల్లూరులో పార్టీ నేతల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు.

అనంతరం వారి అనుమతితో గృహాల తలుపులకు స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, శివ కుమార్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, కిషోర్ కుమార్, నారాయణ రెడ్డి, మురళీ రెడ్డి, బాలిరెడ్డి, ప్రవీణ్, ఆనంద్,కరుణాకర్, రసూల్, బాల చంద్ర, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ మిలాప్


మాట్లాడుతున్న ఖాజా మొహిద్దీన్

కడప ఎడ్యుకేషన్ : ఆల్ మేవా కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కడపలోని పాత కలెక్టరేట్ ఆవరణలోని ఆల్ మేవా కార్యాలయంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జలీల్‌ఖాన్ మాట్లాడుతూ సమాజంలో సోదరభావం, మానవ నైతిక విలువలు , దైవ భీతి ఏర్పడి సన్మార్గంలో నడవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సృష్టిలో మానవులు అందరు సమానమేనని.. ఒకరినొకరు ప్రేమాభిమానాలతోపాటు, సమ భావం కలిగి ఉండాలని తెలియచేశారు. మరో అతిథి కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఖాజా మొహిద్దీన్, ఆల్ మేవా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హబీబుల్లా మాట్లాడారు. ఈద్ మిలాప్ సందర్భంగా ఏర్పాటు చేసిన అల్పాహారం, సీట్లు, పండ్లు అతిథులందరికీ అందజేశారు. సనావుల్లా, ఫక్రుద్దీన్, మౌలాలి, ఖాదర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

యురేనియం ఉద్యోగులకు సీబీఐ నోటీసులు

వేముల : వేముల మండలంలోని తుమ్మలపల్లె యురేనియం కర్మాగారంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్టులో పనిచేస్తున్న గజ్జెల ఉదయ్‌కుమార్‌రెడ్డి మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం సీబీఐ అధికారులు ఉదయ్‌కుమార్‌రెడ్డికి సంబంధించి అక్కడి అధికారులతో వివరాలు సేకరించారు.

ఈ నేపథ్యంలో ప్రాజెక్టులో పనిచేస్తున్న వెంకటరమణ, రాజు, చంద్రశేఖరరెడ్డిలకు ఈనెల 27వ తేదీన గురువారం హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయానికి హాజరు కావాలని నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.

నేటి నుంచి ఆధార్ అప్‌డేట్ సేవలు

లింగాల : మండలంలోని గ్రామ సచివాలయాల్లో గురువారం నుంచి ఆధార్ అప్‌డేట్ సేవలు అందించనున్నట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 27న పార్నపల్లె, 27, 28 తేదీల్లో ఇప్పట్ల, 28, 29వ తేదీల్లో వెలిదండ్ల, మే 1, 2తేదీల్లో కోమన్నూతల, మే 2, 3వ తేదీల్లో మురారిచింతల, మే 4,5 తేదీల్లో బోనాల, మే 6, 8 తేదీల్లో కామ సముద్రం సచివాలయాల్లో ఆధార్ అప్‌డేట్ సేవలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ఆయా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గండి గురుకుల విద్యార్థుల ప్రతిభ

చక్రాయపేట: ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గండి గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గండి గురుకుల పాఠశాలకు చెందిన కె.సమీల్ 845,ఎం.సతీష్ 834,మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. చక్రాయపేట కస్తూర్బా గాంధీ కళాశాలకు చెందిన వాణి 806 మార్కులతో మూడో స్థానంలో, కస్తూర్బా కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 50 శాతం,ద్వితీయ సంవత్సరంలో 31శాత మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 5 శాతం మంది,ద్వితీయ సంవత్సరంలో 17శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

30 లోపు దరఖాస్తు చేసుకోవాలి

కడప అగ్రికల్చర్: వైఎస్సార్ రైతు భరోసాకు అర్హులయిన రైతులు ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు 1బీ, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ తీసుకుని కడప మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆదే విధంగా పీయం కిసాన్ లబ్ధిదారులు కూడా ఈ నెలాఖరులోగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ఈకేవైసీ కోసం ఆధార్‌లింక్ అయిన మొబైల్ నెంబర్‌ను తీసుకుని వ్యవసాయశాఖ కార్యాలయంకానీ, మీ సేవ కేంద్రం దగ్గర కానీ పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించుకోవాలని ఏవో సురేష్‌రెడ్డి తెలిపారు.

విశ్వవిద్యాలయాల్లో రాజకీయాలను నియంత్రించాలి

వైవీయూ : విశ్వవిద్యాలయాల్లో, ఉన్నతవిద్యలో పెరుగుతున్న రాజకీయాలను, అనవసర జోక్యాలను నియంత్రించాలని ఏబీవీపీ నాయకులు కోరారు. బుధవారం వైవీయూలో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యను కలిసి ఏబీవీపీ నాయకులు వినతిపత్ర అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో వేడుకలు, పుట్టినరోజులు, విజయోత్సవాలు నిర్వహించడం సరికాదన్నారు. జీఓనెంబర్ 77 రద్దు చేయాలని కోరారు.

క్లుప్తంగా

3 నుంచి శ్రీలక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు


పిచ్చి మొక్కలను తొలగిస్తున్న కూలీలు

పెండ్లిమర్రి : మండలంలోని చిన్నదాసరిపల్లె గ్రామ సమీపంలోని వెయ్యినూతలకోన క్షేత్రంలో వెలసిన శ్రీలక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మే నెల 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈనేపథ్యంలో ఆలయ ధర్మకర్త పి.నరసింహ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామమని ఆలయ ధర్మకర్త తెలిపారు. ఆలయ అవరణంలో ఉన్న పిచ్చి మొక్కుల తొలగింపు, కోనేర్లలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెండ్లిమర్రి: పెండ్లిమర్రి మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ ఎం.వరలక్ష్మి అధ్యక్షతన జరగనుంది. ఈ విషయాన్ని ఎంపీడీవో అల్తాఫ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

నివాళి

తొండూరు : మండలంలోని బూచుపల్లె గ్రామానికి చెందిన సర్పంచ్ లక్షుమయ్య కుమారుడు ధర్మవరపు ఓబులేసు(38) గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ తొండూరు మండల ఇన్‌ఛార్జి వైఎస్ మధురెడ్డి సర్పంచ్ నివాసానికి వెళ్లి ఓబులేసు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ లక్షుమయ్యను ఓదార్చారు.

ఫైబర్ గ్రిడ్ సేవలు అందించాలి

వేంపల్లె : సామాన్య ప్రజలకు ఫైబర్ గ్రిడ్ సేవలను అందించాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన డిప్యూటీ తహసీల్దార్ శివలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ ఇండియాలో భాగంగా ఫైబర్ గ్రిడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు.వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సునీల్, చంద్ర, మహేష్, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట

జమ్మలమడుగు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేశారని రాష్ట్ర హస్త కళల చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మీ, బీసీ సంఘం నాయకుడు బడిగించల చంద్రమౌళి పేర్కొన్నారు. బుధవారం వారు అనంతపురం జిల్లా నార్పల నుంచి ఫోన్ లో మాట్లాడూతూ ముఖ్యమంత్రి బటన్ నొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 9,55,662 మందికి రూ. 912,71 జమ చేశారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని పథకాలు రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తూ సీఎం వైఎస్ జగన్ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఎస్ఓ, ఎంఈఓ

కమలాపురం : క్రీడలతో మానసికోల్లాసాన్ని పొందొచ్చని మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, ఎంఈఓ జాఫర్ సాదిక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంఎస్ఓ బ్యాటింగ్ చేయగా, ఎంఈఓ బౌలింగ్ చేసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజం అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీపడాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ చంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

బస్సులు నిలిపేయడం తగదు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కేంద్రీయ విద్యాలయానికి రాబోయే విద్యా సంవత్సరంలో ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామన్న నిర్ణయాన్ని అధికారులు ఉపసంహరించుకోవాలని కేంద్రీయ విద్యాలయ తల్లిదండ్రుల సంఘం బుధవారం డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు వినతిపత్రమిచ్చింది. 2014 నుంచి కేవీకి ఆర్టీసీ బస్సును నడుపుతోందన్నారు. విద్యార్థులు ఏటా వెయ్యి బస్సు పాసులు తీసుకుంటున్నారన్నారు. ఇప్పుడు బస్సులు నిలిపివేస్తే విద్యార్థుల చదువులు ఏం కావాలని ప్రశ్నించారు.

'గడప గడప'లో అపూర్వ ఆదరణ


తురకపల్లెలో అవ్వకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : కమలాపురం మండలం నల్లింగాయపల్లె సచివాలయ పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. బుధవారం మండల పరిధిలోని తురకపల్లెలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గడప గడపకు వెళ్లిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తూ, ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. అంతకు ముందు అగస్తలింగాయపల్లెలో గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఏ సీం చేయని విధంగా జగనన్న సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. విద్య, వైద్యం, వ్యవసాయంపై పూర్తి ఫోకస్ చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన 46 నెలల్లో జగనన్న విద్యారంగ సంస్కరణలపై రూ.58,555 కోట్లు ఖర్చు చేశారన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలే మార్చేశారన్నారు. జగనన్న వసతి దీవెన ద్వారా ఇప్పటి వరకు రూ.4276 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశారన్నారు. అలాగే డిజిటల్ విద్య దిశగా అడుగులు వేసిన ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడా ట్యాబ్‌లు పంపిణీ చేసిందన్నారు. ప్రతి వర్గానికి పథకాలు ప్రవేశ పెట్టిన జగనన్నను మరో సారి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ హైమావతిచంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రియాకంమల్లికార్జున రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, శివ కిషోర్‌రెడ్డి, ఈశ్వర్ కొండారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఆంజనేయరెడ్డి, గంగిరెడ్డి, శివారెడ్డి, రామలక్ష్మిరెడ్డి, లక్ష్మీకొండారెడ్డి, చెన్నకేశవ రెడ్డి, రమణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్: (మైలవరం): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వలంటీర్లకు సూచించారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బుధవారం అయ్యవారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేకు వినతులు అందించారు.చిన్నపాటి వర్షానికి రోడ్లపై నీరు నిలుస్తున్నాయని, నీరు నిల్వ ఉండకుండా కాల్వలు నిర్మించాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఇంకా సమస్యలు ఉంటే ప్రజలు తనకు నేరుగా సమాచారం అందించాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఎంపిటీసీ బాలకొండయ్య, సర్పంచ్ సోనుబాయి, మార్కెట్‌యార్డ్ చైర్మన్, వైస్ చెర్మన్ రమణారెడ్డి, చాపాల సుబ్బారాయుడు, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు శివ గుర్విరెడ్డి, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, రామాంజనేయ యాదవ్, విష్ణు వర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణుడి రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో (రేపు) శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణుడు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి రానున్నారు. ఈ విషయాన్ని ఆసుపత్రి యాజమాన్యం వారు తెలిపారు. ఈ సందర్భంగా చెవిలో చీము కారడం, చెవిలో శబ్దాలు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.

అలాగే ఆసుపత్రిలో 24గంటలు ఎండోస్కోపీ, కొలనోస్కోపీ పరీక్షలు, గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు 08568 286189, 9963170177 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ప్రమాదకరం.. ఈ ప్రయాణం


అధిక లోడుతో వెళుతున్న ఆటో

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామానికి వెళ్లే దారిలో అధిక లోడుతో వెళుతున్న ఆటో కనిపించింది. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళుతూ వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు ఆటో చుట్టూ వివిధ వస్తువులను కట్టి అందులోనే వెళుతున్నారు. ఇలాంటి ప్రయాణాలు ప్రమాదమని తెలిసినా పట్టించుకోవడం లేదు.వీటిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి


మాట్లాడుతున్న కె.సి.బాదుల్లా

వేంపల్లె : మే 1వ తేదీన కార్మికుల హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సి.బాదుల్లా పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం కాకుండా కాపాడాలని, భవన నిర్మాణ సంక్షేమ పథకాలను అమలు చేయాలని, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ ప్రతినిధులు రామాంజనేయులు, బాలాజి, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి సొబగులు


సుందరంగా ముస్తాబవుతున్న శ్రీరామాలయం

లింగాల : మండల కేంద్రమైన లింగాల శ్రీరామాలయం సుందరంగా రూపు దిద్దుకుంటోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎండోమెంట్ కింద నిధులు మంజూరు చేయించారు. ప్రజల భాగస్వామ్యంతో రూ.9.40లక్షల ఎండోమెంట్‌కు చెల్లించగా.. ఎండోమెంట్ ద్వారా రూ.36.70లక్షల నిధులు మంజూరయ్యాయి. సుమారు రూ.47లక్షల వ్యయంతో రామాలయ నిర్మాణ పనులు చేపట్టారు.గ్రామ ప్రజల సహాయ సహకారాలతో మరో రూ.10లక్షలు వ్యయం చేసి శ్రీరామాలయం నిర్మించారు. బుధవారం వేద పండతులు ఆలయ ప్రారంభ తేదీలను నిర్ణయించారు. మే 1, 2, 3వ తేదీల్లో ఆలయ జీర్ణోద్ధరణ, దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట, హోమాలు, కలశపూజ నిర్వహించనున్నారు. 3వ తేదీ ఉదయం బండలాగుడు పోటీలు, రాత్రి పాటల కచేరి నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రపంచం గర్వించదగ్గ గణితవేత్త రామానుజన్


శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు

ఏఎఫ్‌యూ: ప్రపంచం గర్వించదగ్గ గణితవేత్త, మేధావి శ్రీనివాస రామానుజన్ అని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య బానోతు ఆంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. శ్రీనివాస రామానుజన్ వర్ధంతి సందర్భంగా బుధవారం డా. వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 20వ శతాబ్దంలో ప్రపంచఖ్యాతి పొందిన గణితమేధావుల్లో రామానుజన్ ఒకరన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడారు. డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, గణిత శాస్త్ర అధ్యాపకులు ఇ.సి. సుప్రియ, సునీలరాణి, అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, వై. మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.